No. of Printed Pages : 4

100046 **6012**

*Register Number*

# Language - Part I - TELUGU - Paper II

## (Prose, Drama, Appreciation of Poem and Translation)

Time Allowed : 3 Hours ] [ Maximum Marks : 80

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) వ్రాయటానికి నలుపు లేక నీలి ఇంకు ఉపయోగించండి.

గమనిక : జవాబులు వివరముగను, సూచించిన విధముగను స్వీయ పద్ధతిలో వ్రాయవలెను.

I. ఈ క్రింది వానిలో **ఏవేని మూడింటికి** పది పంక్తులకు మించని జవాబును వ్రాయుము. **3x4=12**

Answer **any three** of the following questions not exceeding ten lines :

1. ఒంటె సింహము వద్ద మంత్రిగా చేరిన విధమును వివరింపుము.

2. వాతావరణ కాలుష్యానికి గల కారణాలేవి ?

3. ఆహార కాలుష్యం ఎట్లు ఏర్పడును ?

4. రాజకీయ, తాత్విక, కర్మయోధులకు కృష్ణాపత్రిక చేసిన దోహదమెట్టిది ?

5. స్థానం వారి మౌనవ్రతమును గూర్చి తెలుపుము.

II. ఈ క్రింది వానిలో **ఏవేని మూడింటికి** పది పంక్తులలో జవాబులు వ్రాయుము. **3x4=12**

Answer **any three** of the following questions in ten lines :

6. శాల్మలీ వృక్షమును గూర్చి పేర్కొనుము.

7. చరిత్ర – సంస్కృతి చరిత్ర – వివరింపుము.

8. దేశిరచనల గూర్చి వ్రాయుము.

[ Turn over

9. జాలరులు, నావికులు, వర్తకులకు సంబంధించిన సామెతలు కొన్నింటిని పేర్కొనుము.

10. రామదాసు కారాగార బద్ధుడగుటకు కారణము, విముక్తుడైన విధమెట్టిది ?

III. ఈ క్రింది వానిలో **ఒకదాని** గురించి ఇరువది పంక్తులలో జవాబు వ్రాయుము. 1x6=6

Answer **any one** of the following in twenty lines :

11. మిత్రభేదము పాఠ్యభాగ సారాంశమును వ్రాయుము.

12. రామదాసు భద్రాద్రి రామాలయమును ఎట్లు ఉద్ధరించెను ? గోపన్న భక్త రామదాసుగా ప్రజలకు వెల్లడియైనదెట్లు ?

IV. ఈ క్రిందివానిలో **ఏదైన ఒకదానికి** రెండు పుటలు మించని జవాబు వ్రాయుము.

Answer **any one** of the following questions not exceeding two pages :

13. 'ప్రతిజ్ఞా యౌగంధరాయ' నాటకము లోని ప్రథమాంక సారాంశమును వ్రాయుము. 1x10=10

**లేదా**

'ప్రతిజ్ఞా యౌగంధరాయ' నాటకము లోని తృతీయాంక సారాంశమును వ్రాయుము

14. అంగారవతి గుణశీలముల నెన్నునది ? 1x10=10

**లేదా**

నాంది, ప్రస్తావనలను గురించి వ్రాయుము.

V. ఈ క్రింది పద్యమును చదివి, అర్థము చేసుకొని, అందలి భావమును వ్రాసి, అది ఏ పద్యపాదమో తెలిపి, దానిలో ఏ అలంకారమున్నది మొదలగు విశేషాంశములను వివరించుచూ భావ సౌందర్యమును వ్రాయుము. 1x10=10

15. శిల నిద్రించిన గిల్లినారో ? యులిచేఁ జెక్కించినారో! మనో
బలమున్ గూర్చి యమర్చిరో ? తెలియ దీపాషాణముల్ వెన్నము
ద్దల దోలెన్ గఱపించి కట్టినటు లర్థంబౌను నా సిద్ధహ
స్తులు లోకోత్తరులైన మానవులకున్ దుస్సాధమొందున్నదా ?

**VI.** ఈ క్రింది వానిలో **ఏవైన మూడింటిని** ఆంధ్రీకరించుము. **3x2=6**

Translate **any three** of the following :

**16.** All that glitters is not gold.

**17.** Birds of the same feather flock together.

**18.** Casting pearls before shine.

**19.** Empty vessels make the most sound.

**20.** Haste makes waste.

**21.** Knowledge is power.

**VII.** ఈ క్రింది వానిలో **ఒకదానిని** గూర్చి పది పంక్తులలో నిజ జీవితమునకు సంబంధించిన విధముగా వ్రాయుము. **1x4=4**

In the context to the topic in real life, answer **any one** of the following question not exceeding 10 lines.

**22.** (అ) సత్యమేవ జయతే

(ఆ) ఎవరు చేయవలసిన పని వారే చేయాలి

(ఇ) ఎత్తుకు పై ఎత్తు

**లేదా**

'ప్రజాసేవ' ప్రాముఖ్యతను గూర్చి వ్రాయుము.

**VIII.** ఈ క్రింది ప్రశ్నలకు తగిన విధముగా సమాధానములు వ్రాయుము. **10x1=10**

Answer suitably for the following questions.

**23.** నాకు నాటకానికి మూడు రూపాయలిచ్చేవారు అయితేనేం నెలకు సుమారు ఇరవై నాటకాలు ఆడేవాళ్ళం

(విరామ చిహ్నములను గుర్తించుము)

24. మంచు అధికంగా కాస్తున్నది.
(స్వాభావిక పద్ధతిలో సరిచేసి వ్రాయుము)

25. చేటు దురాశ దుఃఖమునకు.
(వాక్యమును క్రమపద్ధతిలో వ్రాయుము)

26. అడగనిదే అమ్మైన పెట్టదు.
(వ్యతిరేకార్థము వచ్చునట్లు వ్రాయుము)

27. నెమళి కంటినీటు వేతకానికి ముద్దు.
(అక్షర దోషములను సవరించి వ్రాయుము)

28. మన ప్రభుత్వం మంచి స్కీమ్స్ తీసుకొచ్చింది.
(అన్యదేశ్య పదమును గుర్తించి వ్రాయుము)

29. శ్రీకృష్ణుడు సాత్యకికి వరమిచ్చెను.
(కర్మార్థక వాక్యములోనికి మార్చుము)

30. రైన్ శాతం సంవత్సర సంవత్సరానికి తగ్గుచున్నది.
(అన్యదేశ్య పదమును దేశ్యముగా మార్చి వ్రాయుము)

31. గోపణ రామ బక్తుడు.
(వాక్యములో విరుద్ధమైన అక్షరములను సవరించి వ్రాయుము)

32. కిన్, కున్, యొక్క, లోన్, లోపల
(ఏ విభక్తి ప్రత్యయమో గుర్తించి వ్రాయుము)

-oOo-